విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 21, డిసెంబర్2023

రైతులను నట్టేటముంచుతున్న రీ సర్వే

భూముల విస్తీర్ణంలో భారీ తేడాలు :
ఉన్న భూమిని ఊడదీస్తున్న సర్వే అధికారులు

విశాలాంధ్ర,-శింగనమల : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూరీ సర్వే రైతుల పాలిట యమపాశంగా మారుతోంది, ఉన్న భూమిని రీ సర్వే చేసి మాకు పకడ్బందీగా జగనన్న భూహక్కు పత్రాలు ఇస్తారని ఎదురు చూసిన రైతులకు వెలక్కాయ గొంతులో పడ్డట్లయి నిరాశే ఎదురైంది, రీ సర్వేలో భూముల విస్తీర్ణంలో భారీ తేడాలు దొల్ల డంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు, రీ సర్వే చేసిన అనంతరం భుహక్కు పత్రాలను ప్రభుత్వం మంజూరు చేస్తోంది, భూ హక్కు పత్రాలను తీసుకునేందుకు రైతులు విముఖత వ్యక్తం చేస్తున్నారు, ఉన్న భూమిని ఎగ్గొట్టి కాస్తోకూస్తో రికార్డుల్లో నమోదు చేసి ఇస్తున్నారని, రైతులకు జరిగిన అన్యాయంపై రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా రైతుల విన్నపాలు అధికారులు భేఖాతరు చేస్తూంటే రైతులను ఆగ్రహానికి గురవుతున్నారు, మనం తినే ఆహారం రైతు పండించినదని గుర్తు లేకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తూ రైతులను చిన్నచూపు చూస్తూ వారి సమస్యలను గాలికి వదిలేస్తున్నారని మండిపడుతున్నారు, రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ప్రయోజనం లేదంటున్నారు, శింగనమల మండలం కొరివి పల్లి గ్రామానికి చెందిన ఉప్పర సూర్యనారాయణకు రాచేపల్లి గ్రామ రెవెన్యూ పొలంలో 463-2 సర్వే నంబర్లో రెండు ఎకరాల 10 సెంట్లు వంశపారంపర్యంగా సంక్రమించిన ఆస్తని, రీ సర్వే అనంతరం ఉన్న భూమి ఊడదీసి 085 సెంట్లు మాత్రమే భూ హక్కు పత్రాలలో నమోదు చేసి ఇచ్చారని, ఉన్న భూమి కూడా ఊడదీశారని మిగిలిన భూమి ఎక్కడ పోయిందో నాకు అంతు పట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు, నాకున్నది రెండెకరాల 10 సెంట్లు మాత్రమేనని అధికారులు అది కూడా లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు, రీ సర్వే అనంతరం భూములు భారీవ్యత్యాసాలు ఏ విధంగా వచ్చాయో అధికారులు వాటిని సరిదిద్దకుండా వెబ్ ల్యాండ్ ఆన్లైన్లో అలాగే నమోదు చేయడంతో వ్యత్యాసాలు వచ్చి గ్రామాల్లో రైతుల మధ్య వాగ్వాదాలు చోటు చేసుకుంటున్నాయని రైతులు ఆవేదన వెలిబుచ్చారు, రీ సర్వే అనంతరం భూముల కొలతలు ఖచ్చితంగా వస్తాయనుకుంటే ఉన్న భూములను తొలగిస్తూ రీ సర్వేలో భారీ అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ఈ లోపాలను ఉన్నతాధికారులు ఈ వ్యత్యాసాలను గుర్తించకపోవడం ఆందోళనకు గురి చేస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రీ సర్వేలో భూ హక్కు పత్రాలలో భూమి తక్కువగా చూపారని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతు సూర్యనారాయణ

నూతన ఎస్ఐని కలిసిన బెలుగుప్ప జనసేన నాయకులు

విశాలాంధ్ర, బెలుగుప్ప : మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టిన శివని బుధవారం బెళగుప్ప పోలీస్స్టేషన్లో మర్యాద పూర్వకంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు కాసంశెట్టి సుధీర్ కలిశారు. అనంతరం శివకు శాలువ కప్పి, కరచాలనం చేసి అభినందనలు తెలిపారు. జనసేన పార్టీ పోలీసులకు ఎప్పుడు సహకరిస్తుందని తెలియజేశారు. వీరి వెంట మండల నాయకులు రవినాయక్, తిప్పయ్య, అజయ్, మోహన్, త్రినీల్, తదితరులు ఉన్నారు.

టీడీపీ నేతలకు షో చేయడమే తెలుసు

-: ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్న నేతలు

విశాలాంధ్ర-అనంతపురం రూరల్ : సీఎం వైఎస్ జగన్ పేదల పక్షపాతి అని, టీడీపీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతలకు షో చేయ డమే తెలుసని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నా రు. బుధవారం సాయంత్రం నగరంలోని 71వ సచివాలయం పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా పని చేసినా ప్రజలకు చేసిన మంచి ఏమీ లేదని, వైఎస్ జగన్ ముఖ్య మంత్రిగా ఉన్నంత వరకు సంక్షేమ పథకాలు ఆగవని స్పష్టం చేశారు. గతంలో చంద్రబాబు అధికారంలో ఉండగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి వైసీపీని ఆదరిం చాలని కోరారు. జగన్ మరోసారి సీఎం అయితే రెట్టింపు సంక్షేమ పథకాలు అందిస్తా మని స్పష్టం చేశారు. అనంతపురం నగరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశామని తెలిపారు. ఇందిరాగాంధీ నగర్ వాసులకు త్వరలోనే పట్టాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సీఎం జగన్మోహన్రెడ్డి పుట్టిన రోజు పురస్కరిం చుకుని ప్రజాప్రతి నిధులు, వైసీపీ శ్రేణులు కేక్ కట్ చేశారు. కార్యక్ర మంలో మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్రెడ్డి, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖం`రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి మదన్మోహన్ రెడ్డి, వైసీపీ క్లస్టర్ అధ్యక్షుడు రమణారెడ్డి, కార్పొరేటర్లు మునిశేఖర్, శేఖర్ బాబు, సైఫుల్లాబేగ్, వైసీపీ జిల్లా కార్యదర్శి రాధా కృష్ణ, వైసీపీ నేతలు సుజాత, రామలింగ, గౌడ్ పాల్గొన్నారు.

ముదిగుబబ్బలో అమరావతి, సెవెన్ హిల్స్ ఎక్స్ప్రెస్ రైళ్లు ఆపాలి...

విశాలాంధ్ర, ముదిగుబ్బ : ముదిగుబ్బ రైల్వే స్టేషన్లో అన్ని ఎక్స్ప్రెస్ రైళ్లను నిలిచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, సిపిఐ ఆధ్వర్యంలో మండల అఖిలపక్ష నాయకులు పట్టణ ప్రజలు బుధవారం ముదిగుబ్బ రైల్వే స్టేషన్ మాస్టర్ జాస్తి నాగభూషణంకు వినతిపత్రం అందించారు. సిపిఐ మండల కార్య దర్శి చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా లోనే పెద్ద మండలంగా పేరుగాంచి, సుమారు 120 నుంచి 150 గ్రామాలకు అనుసంధానంగా ఉన్న, ముదిగుబ్బ రైల్వే స్టేషన్ నుంచి వేల సంఖ్యలో ప్రయాణికులు ఇక్కడ నుంచి రైలు ప్రయాణం చేస్తుంటా రని, ఈ నేపథంలో ఈ రైల్వే స్టేషన్ మార్గం గుండా రోజు 5 నుంచి 6 ఎక్స్ప్రెస్ రైళ్లు తిరుగుతున్నాయని, కాగా ఇక్కడ ఒకటి మినహా మిగతా ఎక్స్ప్రెస్ రైళ్లు నిలబడకపోవడంతో, సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా ఇక్కడి నుంచి హైదరాబాద్కు వెళ్లే ఎక్స్ప్రెస్ రైళ్లు నిలవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి, సెవెన్ హిల్స్, ఎక్స్ప్రెస్ రైళ్లను తక్షణమే ఇక్కడ నిలిపే విధంగా చర్య తీసు కోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బాసినేని ప్రభాకర్, టిడిపి నాయకులు సోమల లక్ష్మీనారాయణ, రాగి నాయుడు, లక్ష్మీ నాయక్, తుమ్మల గోవింద పాల్గొన్నారు

ఎమ్మెల్యే కేశవ్తో పాటు మరో 10 మందిపై కేసు నమోదు

విశాలాంధ్ర :ఉరవకొండ ఎలాంటి అనుమతులు లేకుండా 19వ తేదీ మంగళవారం ఉరవకొండ సమీపంలోని ఎన్ హెచ్ 42 ప్రధాన జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో కార్యక్రమాలు చేసిన ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్తో పాటు మరో 10 మందిపై కేసులు నమోదు చేసినట్లు గుంతకల్లు డీఎస్పీ నర్సింగప్ప తెలిపారు. బుధవారం ఉరవకొండలోని పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ. రైతులపై కేసులు నమోదు చేయలేదని, అనుమతి తీసుకోకుండా ధర్నా చేసిన వారిపై మాత్రమే కేసులు నమోదు చేశామన్నారు. రైతులపై కేసులు నమోదు చేసినట్లు కొన్ని మీడియా సంస్థలు అసత్య ప్రచారాలు చేశాయని ఇది వాస్తవం కాదన్నారు. మీడియా సంస్థలు వాస్తవాలను తెలుసుకునే ప్రచారం చేయాలన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా జాతీయ రహ దారిపై మూడు గంటల పాటు ధర్నా చేయడం వల్ల వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. విలేకరుల సమావేశంలో ఉరవకొండ అర్బన్ సీఐ తిమ్మయ్య, రూరల్ సీఐ ప్రవీణ్కుమార్ పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

రూ. 15 లక్షల 23 తులాల బంగారు, 2 కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం : ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

విశాలాంధ్ర అనంతపురం వైద్యం : ఐదు రాష్ట్రాలలో పేరు మోసిన అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు చేసి అతని దగ్గర నుంచి 15 లక్షల విలువచేసే 23 తులాల బంగారు, 2 కేజీల వెండి ఆధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. లికన్ అశోక్ కులకర్ణి,సచిన్ మానే, ఇతనిపై ఐదు రాష్ట్రాలలో 80 పైగా కేసులు ఉన్నాయి నౌరంగి ఆశ్రమము, పండరీపూర్, సోలాపూర్ జిల్లా, మహారాష్ట్ర స్టేట్. ఇతను రాత్రిపూట తాళం వేసిన ఇళ్లలో తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడు తున్నాడు. అనంతపురం, గుంతకల్లు, ఆలూరులలో చోరీలు చేశాడు. వీటితో పాటు ఇతను పాత నేరస్తుడు. ఆంధ్రప్రదేశ్తో పాటు తెలంగాణ, మహరాష్ట్ర, కర్నాటక, గుజరాత్ రాష్ట్రాలలో సుమారు 80కి పైగా దొంగతనాలు చేశాడు. కర్నాటకలోని మూడు కేసుల్లో శిక్షలు కూడా అనుభవించాడు. ఇతనిపై వారంట్లు పెండింగులో ఉన్నాయి. ఇటీవలే జైలు నుండీ బయటికొచ్చి మళ్లీ పాత పంథా కొనసాగించాడు. ఈక్రమంలోనే అనంతపురం, గుంతకల్లు, ఆలూరులలో చోరీలు చేశాడు. ఎస్పి కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు పక్కా సమాచారంతో అనంతపురము ఎస్డిపిఓ ప్రసాద రెడ్డి పర్యవేక్షణలో అనంతపురం మూడవ పట్టణ సి.ఐ కె. ధరణి కిషోర్, సిసిఎస్ సి.ఐ జీ.టీ నాయుడు, గుంతకల్లు వన్ టౌన్ సి.ఐ రామసుబ్బయ్య, ఎస్సైలు గోపాలుడు, నాగరాజుల ఆధ్వర్యంలో హెచ్సి, సి.శ్రీధర్, శ్రీనివాసులు పీసీ 'ఎస్ ఫరూక్, రంజిత్, బాలకృష్ణ, దాస్లు బృందంగా ఏర్పడి అనంతపురము టౌన్లోని రైల్వే స్టేషన్ వద్ద నిందితుడిని బుధవారం ఉదయం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఐదు రాష్ట్రాలలో పేరు మోసిన దొంగను అరెస్టు చేసిన అనంతపురం మూడవ పట్టణ సి.ఐ కె.ధరణి కిషోర్, సిసిఎస్ సి.ఐ జీ.టి నాయుడు, గుంతకల్లు ఒన్ టౌన్ సి.ఐ రామసుబ్బయ్య, ఎస్సైలు గోపాలుడు, నాగరాజుల ఆధ్వర్యంలో హెచ్సీ ఎస్.శ్రీధర్, శ్రీనివాసులు పీసీ ఫరూక్, రంజిత్, బాలకృష్ణ, దాస్లను ఎస్పీ అభినందించారు.

జగనన్న విదేశీ విద్యా దీవెన ప్రోత్సాహకం విడుదల

విశాలాంధ్ర అనంతపురం వైద్యం : తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్రెడ్డి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశారు. అనంతపురం కలెక్టరేట్లోని వీసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ ఎం.గౌతమి, జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, డిసిసిబి చైర్ పర్సన్ లిఖిత, ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ మంజుల, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ అన్నాదొర, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి మహమ్మద్ రఫీ, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఐదుగురు లబ్ధిదారులకు రూ.54,40,142లు ఆర్థిక లబ్ధి చేకూరిందని కలెక్టర్ పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో టోర్నీలో 13 మంది చిన్నారులకు పతకాలు

-: కలెక్టర్ ఎం.గౌతమి అభినందన

విశాలాంధ్ర అనంతపురం వైద్యం : రాష్ట్రస్థాయి తైక్వాండో టోర్నీలో గుత్తి ఆర్ఎస్ కు చెందిన 13 మంది చిన్నారులు పథకాలు సాధించడం అభినందనీయమని కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ వద్ద రాష్ట్రస్థాయి తైక్వాండో టోర్నమెంట్లో గోల్డ్ మెడల్ సాధించిన చిన్నారులు కలెక్టర్ని కలవగా, వారిని అభినందించారు. ఈ సందర్భంగా తైక్వాండో మాస్టర్ పిఆర్.వినీత్ మాట్లాడుతూ గుత్తి ఆర్ఎస్ లోని పిఆర్.వినీత్ ట్రెనింగ్ ఇన్స్టిట్యూట్ నుంచి 15 మంది చిన్నారులు ఈనెల 16, 17వ తేదీలో గుంటూరు జిల్లాలోని రేపల్లెలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో టోర్నమెంట్లో పాల్గొన్నారని, అందులో 13 మంది చిన్నారులు గోల్డ్ మెడల్స్ సాధించారని, అందులో బి.శరణ్య, పి.మహాలక్ష్మి, బి.నవాజ్ అహ్మద్ షరీఫ్, కె.జితేంద్ర, వి.హర్షవర్ధన్, సి.వెన్నెల హాసిని, అగ్రహారం భావన, వి.లోక సాయి చరణ్, కె.మోక్షిత్, వి.సాత్విక శివాని, వి.ప్రణీత్ శివం, పీఆర్. లక్ష్మీనరసింహలు మెడల్స్ సాధించారని తెలిపారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ చైర్మన్ ఉమర్షరీఫ్, తైక్వాండో మాస్టర్ తండ్రి చిన్న రంగన్న పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు..

విశాలాంధ్ర, శెట్టూరు : ఆర్డీటీ ఫీల్డ్ ఆఫీస్లో మండల సత్యమిత్ర సమైక్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సదస్సు కార్యక్రమానికి మండల వెటర్నరీ డాక్టర్ సాయి సుమంత్, ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ మణికంత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు గురించి తెలియజేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సత్యమిత్ర సమైక్య గ్రూపులు ఏర్పాటు చేసుకొని వచ్చిన డబ్బులు ద్వారా ప్రత్యామ్నాయ పంటలు ఉపయోగించుకుంటామని తెలిపారు. పాడి పశువులకు వ్యాధులు రాకుండా ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలి, పాడి పశువుల నుండి పాలు తీసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలన్న విషయాలను రైతులకు క్లుప్తంగా వివరించారు ప్రతి గ్రామ సచివాలయం వెటర్నరీ పశువులకు ఎలాంటి వ్యాధులు ఉన్న టీకాలు వేస్తారన్నారు. పశువులకు ఇన్సూరెన్స్ ఏ విధంగా చేయించుకోవాలి, ఏఎఫ్ ఎకాలజీ గ్రూపుల ద్వారా కూడా ప్రస్తుతం విభిన్న జీవనోపాదులకు లోన్స్ ఏ వ్యాపారానికి ఎంత మొత్తాన్ని ఇస్తామన్న విషయాన్ని క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో మండల టీమ్ లీడర్ రమేష్, అసోసియేట్, లక్ష్మన్న, విక్రమ్ మణిపాల్రెడ్డి, కుళ్లాయప్ప, మహేష్, రాఘవేంద్ర పవన్ కళ్యాణ్ బాబు, బాబు పాడి రైతులు పాల్గొన్నారు

పండ్ల మొక్కల సాగుపై దృష్టి పెట్టండి

విశాలాంధ్ర,శెట్టూరు : పండ్ల మొక్కలపైన ప్రతి ఒక్క రైతు అవగాహన పెంచుకోవాలని ఉద్యానవన శాఖ అధికారి గౌసియా బేగం పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ములకలేడు తిప్పనపల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయతీల గురించి తెలియజేశారు ఫారం ఫాండ్, ఏరియా ఎక్సన్స్, కోల్డ్ స్టోరేజ్, ప్యాక్ హౌస్, కలెక్షన్ సెంటర్స్, స్ప్రే తరతర వాటి గురించి రైతులకు అవగాహన కల్పించారు కావలసిన రైతులు సమీపంలో గ్రామ సచివాలయం నమోదు చేసుకోవాలని వారు సూచించారు,కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ నాగరాజ్, ఎంపీటీసీ లింగప్ప ఆర్బీకే సిబ్బంది విజయ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల సమన్వయ లోపంతో ఒకరికి తీవ్రగాయాలు

గాయపడ్డ వ్యక్తిని బెంగళూరుకు తరలించిన కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర, ఎన్పికుంట : నంబులపూలకుంట మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గురువారం విద్యుత్ సిబ్బంది అధికారుల సమన్వయ లోపంతో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. విద్యుత్ అధికారులు 11 కేవీ లైన్ లో మరమ్మతుల పేరుతో ఎల్సి తీసుకునే సమయంలో ఒక ఫీడర్ కు బదులు మరొక పీడర్కు ఎల్సి తీసుకోవడంతో కాంట్రాక్టర్ లేబర్ గా పనిచేస్తున్న రవికుమార్ నాయక్ తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. 11 కెవి విద్యుత్ లైన్ లో మరమ్మతులు చేయాలని మద్రికొమ్మదిన్నే ఫీడర్లో ఎల్సి తీసుకోవాల్సింది పోయి పెదబల్లి పీడర్లో ఎల్సి తీసుకున్నట్లు సంబంధిత సబ్ స్టేషన్ సిబ్బంది చెబుతున్నారు. ఎల్సి తీసుకున్న సంబంధిత వ్యక్తి మద్రికొమ్మదీన్నే పేరు చెప్పాల్సింది పోయి పెదబల్లి పేరు చెప్పడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది ప్రైవేటు సిబ్బంది ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. విద్యుత్ సంస్థలలో పనిచేస్తూ దినసరి కూలీగా ఉన్న రవికుమార్ నాయక్ తీవ్రంగా గాయపడిన సంఘటన ఎన్పి కుంట మండలంలో చోటుచేసుకుంది. రవి కుమార్ నాయక్ స్వస్థలం కదిరి మండలంలోని ఎర్రదొడ్డి పంచాయితీ బోడేనాయక్ తండాకి చెందిన వ్యక్తిగా గుర్తించారు. దినసరి కూలిగా పనిచేస్తున్న రవికుమార్ నాయక్ తీవ్రంగా గాయపడడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గాయపడిన రవికుమార్ నాయక్ గాయపడిన సంఘటన చూసి కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు వ్యక్తం చేశారు. విద్యుత్ సిబ్బంది ఎల్సి పేరుతో ప్రైవేట్ సిబ్బందితో పనులు చేయించుకుంటూ ప్రైవేటు సిబ్బంది ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని రవికుమార్ నాయక్ కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత విద్యుత్ శాఖలో పని చేస్తూ ఇటీవలే సంబంధిత కాంట్రాక్టర్ ఉద్యోగ విరమణ చేసినట్లు విద్యుత్ ఉద్యోగులు వివరిస్తున్నారు. ఏఈ వివరణ కోరగా ఎల్సి తీసుకొని సమయంలో విద్యుత్ సిబ్బంది నిర్వాకంపై క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ట్రాన్స్కో ఏఈ సాలేహ భాష పేర్కొన్నారు.

అంగన్వాడీలను రోడ్డుకీడ్చిన వైసీపీ ప్రభుత్వం

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి

ప్రసంగిస్తున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి

విశాలాంధ్ర-శింగనమల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట 9వ రోజు అంగన్వాడీల సమ్మెకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిన్నప్ప యాదవ్ బుధవారం సంఘీభావం తెలిపారు, ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి మాట్లాడుతూ! అంగన్వాడీల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వేతనాలు పెంచి,రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ధరల కనుగుణంగా వేతనాలు పెంచి, రాజకీయ ఒత్తిళ్ళను తగ్గించాలన్నారు. అంగన్వాడీలపై ప్రభుత్వం నిరంకుశ ధోరణిని మానుకొని వారితో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు, అంగన్వాడీలతో ప్రభుత్వంవెట్టి చాకిరీ చేయించు కొంటున్నదని, అంగన్వాడీల గ్రాట్యుటీ, పదవీ విరమణ పథకాలను అమలు చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పును కూడా రాష్ట్ర ప్రభుత్వం బేఖాతరు చేస్తున్నదని మండిపడ్డారు, వంటావార్పు చేసి నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు.

నిరసనలతో సమ్మె కొనసాగింది. సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎన్.మధుసూదన్,రంగారెడ్డి, జి.శ్రీనివాసులు అంగన్వాడీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర యాడికి : అంగన్వాడీలకు తక్షణమే న్యాయం చేసి వారి డిమాండ్లను నెరవేర్చాలని రాష్ట్ర సిపిఎం నాయకులు ఓబులేసు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాముడు యాదవ్, తాడిపత్రి పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ అన్నారు. మండల కేంద్రం శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ సమీపంలో అంగన్వాడీ వర్కర్లు చేపట్టిన ధర్నాకు 9వ రోజు వారికి సంఘీభావంగా రాష్ట్ర సిపిఎం, సిపిఐ నాయకులు ధర్నాలో పాల్గొన్నారు. అంగన్వాడి కార్మికులకు గ్రాడ్యుటీ ఇవ్వాలని, రాజకీయ జోక్యాన్ని నివారించాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు ప్రమోషన్లు కల్పించాలని, ఫేస్ రికగ్నైజేషన్ యాప్ రద్దు చేయాలని, సర్వీస్లో ఉండి చనిపోయిన అంగన్వాడి కుటుం బంలో ఒకరికి ఉద్యోగం బీమా అమలు చేయాలని కోరారు. కార్యక్ర మంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి వెంకటరాముడు, బండారు రాఘవ, గరిడి శివన్న, బాలన్న, ఆశవర్కర్లు హేమావతి, మహాలక్ష్మి, జీనత్ తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో అంగన్వాడీల భిక్షాటన..

విశాలాంధ్ర లేపాక్షి : తొమ్మిది రోజులుగా పెద్దఎత్తున నిరసన తెలుపుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచెట్టిపల్లి వినోద్కుమార్, సిపిఐ మండల కార్యదర్శి శివప్ప, ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం లేపాక్షి బస్టాండ్ ఆవరణంలో చిరు వ్యాపారులు, కూరగాయల తోపుడు బండ్లు దుకాణదారుల వద్ద రోడ్డు ఇరువైపుల బిక్షాటన చేశారు. తాసిల్దార్ కార్యాలయం ముందు జోలిపట్టి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి, అంగన్వాడివర్కర్లు ధనమ్మ, దేవిరూప సునీత పాల్గొన్నారు..

వంట వార్పులతో అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర :ఉరవకొండ తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీల సమ్మె బుధవారం 9వ రోజు వంట వార్పుల

బిక్షాటన చేపట్టిన అంగన్వాడీలు

విశాలాంధ్ర, శెట్టూరు : అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన కోర్కెల పరిష్కారం కోసం కొనసాగుతున్న నిరవధిక సమ్మె బుధవారం నాటికి తొమ్మిదో రోజుకు చేరుకుంది. తొమ్మిదో రోజు అంగన్వాడీ కార్యకర్తలంతా మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతంలో కిరాణా దుకాణాలు హెూటల్స్ రహదారిపై తిరిగే వాహనదారులతో ఇంటింటికీ తిరుగుతూ బిక్షాటన చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఇంటింటికి వెళ్లి రెండు నెలలుగా జీతాలు లేవని తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, తమకు ఆర్థిక సహాయం చేయాలని దుకాణం దుకాణంకు వెళ్లి బిక్షాటణ చేశారు. పలువురు వ్యాపారులు బాటసారి వాహనదారులు అంగన్వాడి వర్కర్లకు చిల్లర నోట్లు దానం చేశారు. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని, అంగన్వాడి వర్కర్లు జీతాలు పెంచాలని, న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు అపర్ణ, ద్రాక్షాయిని సరస్వతి, విశాలాక్షి, గౌరీ, అంజనమ్మ, వన్నూరక్క అంగన్వాడి కార్యకర్తలు సహాయకులు, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-శింగనమల: అనంతపురం నగరంలోని కళ్యాణ దుర్గం రోడ్డులో, గల ఎబినేజర్ పెంతుకొస్తూ చర్చిలో ముక్కోటి అంబికా సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ దంపెట్ల శివ, ట్రస్టీ లావణ్య మాధురి ఆధ్వర్యంలో హ్యాపీ క్రిసమస్ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ముక్కోటి అంబికా సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దంపెట్ల శివ కేక్కట్ చేసీ 22 మంది పాస్టర్లకు వస్త్రదానం. ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలు ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు కార్యక్రమంలో ట్రస్టీ లావణ్య మాధురి, ట్రస్ట్ కో-ఆర్డినేటర్ రామంజి ఫాస్టర్ జేమ్స్ పాల్ నాయక్, ఫాస్టర్ జాస్వా తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి చేయూత ..



విశాలాంధ్ర-శింగనమల మండలంలోని సలకం చెరువు గ్రామంలో ఆకలి తో అలమటిస్తున్న వృద్ధుల కుటుంబానికి 50 కేజీల బియ్యం ప్యాకెట్ నిత్యావసర సరుకులను సిపిఐ జిల్లా సమితి సభ్యులు తరిమెల రామాంజనేయులు బుధవారం వృద్ధుల కుటుంబానికి అందించారు. లక్ష్మిదేవి భర్త రామదాసు దంపతులకు పిల్లలు లేరు. కనీసం రేషన్కార్డు కూడా అధికారులు ఇవ్వకపోవడంతో తినడానికి తిండి లేక అవస్థలు పడుతున్నారు. అవస్థలను గుర్తించి సొంత నిధు లతో 50 కేజీలు బియ్యం నిత్యావసర సరుకులు తీసుకెళ్లి తరిమెల రామాంజనే యులు ఇచ్చి మానవత్వం చాటుకున్నారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, ఇరు వెందుల శ్రీరాములు, రాజారాం, ఆదినారాయణ, సంజీవప్ప, శివప్రసాద్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు

కరువు ప్రాంత విద్యార్థులకు ఫీజులు రద్దు చేయాలి

ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్

విశాలాంధ్ర పుట్టపర్తి : కరువు ప్రాంత విద్యార్థులకు ఫీజులు రద్దుచేసి కరువు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు కోరారు. బుధవారం సత్యసాయి కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లజోడు పవన్, చంద్రశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న కుక్, కమాటీ, వాచ్‌మెన్, వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలని, ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలు 2000 రూపాయలు పెంచాలన్నారు. పెండింగ్లో ఉన్న కోటి 70 లక్షలు కాస్మోటిక్ చార్జీలు తక్షణమే విడుదల చేయాలన్నారు. ఖాళీగా ఉన్న కుక్, అటెండర్, వాచ్మెన్ కామాటి ట్యూటర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి. ప్రభుత్వ వసతి గృహాలు ఏళ్ల తరబడినవి కావడం వల్ల కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. మరుగు దొడ్లు, స్నానపు గదులు ఏర్పాటు చేయాలి. అమ్మాయిల హాస్టల్స్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఏటా ట్రంకు పెట్టలు, ప్లేట్లు, గ్లాసులు, దుప్పట్లు పంపిణీ చేయాలి. విద్యార్థులకు మెడికల్ కిట్లు అందజేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలి. జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథ కాన్ని కొనసాగించాలి. పెండింగ్ లో విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అమ్మఒడి పథకాన్ని కోతలు విధించకుండా కుటుంబం ఉన్న ప్రతి విద్యార్థికి అందజేస్తానని మాయమాటలు చెప్పి విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. పెండింగ్ లో ఉన్న పాఠ్య పుస్తకాలు సత్వరమే అందజేయాలి. జిల్లాలోని కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేసి, కరువు స్కాలర్ షిప్‌లు మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సత్వరమే విద్యారంగ సమస్యలు పరిష్క రించాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను చేతన్య పరచి పెద్దఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చ రించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్‌రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి నాయకులు దేవరాజ్ వరుణ్ కార్తీక్ పవన్ గణేష్ ఉదయ్, హరీష్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి.. సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర పుట్టపర్తి : సమగ్ర శిక్ష అభియాన్ కింద పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేసారు. బుధవారం ఆర్డీవో కార్యాలయం ముందు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సత్య సాయి జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్యయాదవ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ పనికి తగ్గ కనీసవేతనం, 32 వేల రూపాయలు ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకోవాలని అధికారం లోకి వస్తే అందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రతినెలా జీతాలు అందడం లేదని 5 నెలలుగా పెండింగ్ ఉన్నాయని ప్రతినెలా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్‌లు నెరవేర్చాలని కోరారు.

సబ్ కలెక్టర్‌కు ఆత్మీయ వీడ్కోలు, సన్మానం

విశాలాంధ్ర పెనుకొండ : పెనుకొండ సబ్ కలెక్టర్‌గా పని చేస్తున్న కార్తీక్ పదోన్నతిపై అల్లూరి సీతారామ రాజు జిల్లాకు జాయింట్ కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా బుధవారం డివిజన్లోని తహసీల్దార్లు పుర ప్రముఖులు కార్యాలయ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఆయన సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా రెవెన్యూ సిబ్బంది ఇతర సిబ్బంది సహకారంతో 14 నెలలపాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకున్నామని, ఉద్యోగులు రాజీపడకుండా పనిచేసుకుంటూ వెళ్లాలని సూచిం చారు. కార్యక్రమంలో తహసీల్దార్లు కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివ రామకృష్ణ బృందం పాల్గొన్నారు.

నూతన సబ్ కలెక్టర్‌గా భరత్

విశాలాంధ్ర పెనుకొండ : పెనుకొండ సబ్ కలెక్టర్‌గా నూతనంగా ఎంపి కైన భరత్ బుధవారం పదవీ బాధ్యతలను స్వీక రించారు, ఆయనకు డివిజన్లోని తహ సీల్దార్లు రెవెన్యూ సిబ్బంది కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

మా డిమాండ్లు నెరవేర్చేవరకు సమ్మెను ఉధృతం చేస్తాం

విశాలాంధ్ర ధర్మవరం:: అంగన్వాడి కేంద్రాలలో పనిచేస్తున్న మా సమస్యలను పరిష్కారం చేసేంతవరకు తాము పోరాటాలను ఉధృతం చేస్తామని అంగన్వాడీ కార్మికుల సంఘం నాయకురాలు పేర్కొన్నారు. బుధ వారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణ ముందు భాగంలో వారు నిరాహార దీక్షలు నిర్వహించారు. అనంతరం పట్టణంలో భిక్షాటన నిర్వహించారు. వీరి దీక్షలకు విద్యార్థి యువజన సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు మద్దతును ప్రకటించారు. అనంతరం అంగన్వాడి ధర్మవరం ప్రాజెక్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి చంద్రకళ, పోతక్క, దీన, అరుణ, అనిత, కృష్ణవేణి, భువనేశ్వరి, లలిత మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలపై ఇన్ని రోజులుగా నిరాహార దీక్షలు వివిధ దశల్లో నిరసనలు తెలిపిన ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రస్తుత సమాజంలో చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషిస్తున్నామని, మా జీవన పరిస్థితులను గురించి నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి తెలిపిన స్పందించకపోవడం దారుణం అన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నాలుగు సంవత్సరాలు గడిచినా కూడా అమలు చేయకపోవడం బాధాకరమని తెలిపారు. అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకా రం అంగన్వాడీలకు గ్రాజువిటీని అమలు పరచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలకు పెంచాలని ఆఖరి వేతనంలో 50 శాతము పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పదవీ విరమణ వయస్సు 62 సంవత్స రాలకు పెంచాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యమును కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయ కులు, కార్యకర్తలు, సిఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ ఆయుబ్ ఖాన్, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

అరుణాచలానికి బస్సు ఏర్పాటు..

విశాలాంధ్ర ధర్మవరం: ఈనెల 26వ తేదీ పౌర్ణమి సందర్భంగా అరుణాచలం గిరి ప్రదర్శన కాణిపాకం గోల్డెన్ టెంపుల్ నుంచి దర్శనార్థం ధర్మవరం ఆర్టీసీ డిపో నుండి ఈనెల 25వ తేదీ ఉదయం ఐదున్నర గంటలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. రాను పోను చార్జీలు రూ.1600లు మాత్రమేనని తెలిపారు. దర్శనానికి వెళ్లవలసిన భక్తాదులు ఆన్లైన్లో గాని, బస్టాండ్ రిజర్వేషన్ కౌంటర్లో కానీ సీట్లు రిజర్వేషన్ చేసుకునే అవకాశం కలదు అని తెలిపారు. "భగవంతుని సేవలో భక్తులు- భక్తుల సేవలో ఏపీఎస్ఆర్టీసీ" ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 7382860947కు గాని 6300220650కు సంప్రదించాలని తెలిపారు. అవకాశాన్ని భక్తాదులు సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ ఆదాయా నికి సహకరించాలని కోరారు.

వ్యాపారులకు అవగాహన సదస్సు ఎంతో ఉపయోగం..

విశాలాంధ్ర ధర్మవరం:: ఆర్టీసీకి సంబంధించిన స్థలాలలో వ్యాపారాలు చేసుకోవడానికి అవ గాహన సదస్సులు ఎంతగానో ఉప యోగపడతాయని జిల్లా ప్రజా రవాణా అధికారి టి.మధుసూదన్ తెలిపారు. బుధవారం ధర్మవరం ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాల యంలో వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం డిపోకు సంబంధించిన బత్తలపల్లి బస్ స్టేషన్ ఖాళీ స్థలం ఓఎస్-15 కింద డిపో ఆఫీస్‌లో వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించామని తెలి పారు. బస్టాండు టెండర్‌లో పాల్గొనుటకు చేయాల్సిన విధి విధానాలను క్లుప్తంగా తాము వ్యాపారులకు వివరించామన్నారు. టెండర్ దరఖాస్తులను డౌన్లోడ్ చేసుకొని కడప ఈడి ఆఫీసులో ఈనెల 26వ తేదీ లోపల పంపా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ సివిల్స్ సురేంద్రబాబు, ధర్మవరం డిపో మేనేజర్ సత్యనారాయణ తోపాటు 30 మంది వ్యాపారస్తులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశులు, ఆఫీస్ సూపర్డెంట్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

అనాథలకు డ్యాన్స్ మాస్టర్ అన్నదానం

విశాలాంధ్ర ధర్మవరం:: పట్టణంలోని శ్రీ లలితా నాట్య కళా నికేతన్ నాట్య గురువు బాబు బాలాజీ పెద్ద కుమార్తె హర్షశ్రీ పుట్టిన రోజు సందర్భంగా తారక్ చేయుట ట్రస్ట్ ద్వారా 200 మంది అనాథలకు, బిక్షగాళ్లకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చామని డాన్స్ మాస్టర్ బాబు బాలాజీ పేర్కొన్నారు. అదేవిధంగా అనాథాశ్ర మంలోని వృద్ధులకు కూడా అన్నదానం చేశామన్నారు. తదుపరి తారక్ చేయుట ట్రస్ట్ అధ్యక్షులు రామాంజనేయులు బాబు బాలాజీకి కృతజ్ఞతలు తెలియజేశారు. తదుపరి బాబు బాలాజీ కుమార్తె హర్ష శ్రీ మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలు జరుపుకోవడం తనకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ప్రతిఒక్కరూ జన్మదిన వేడుకలను ఈ విధంగా జరుపుకుంటే మానవతా విలువలు, మానవసేవే మాధవసేవ అన్న సూక్తులు నిజమయ్యే అవకాశం ఉందన్నారు. వృద్ధులు హర్షశ్రీకి ఆశీస్సులను అందజేశారు.

సామాన్య ప్రజలే అద్భుతాలు సృష్టిస్తారు

- ఆర్‌డీటీ మహిళా డైరెక్టర్ విష ఫెర్రర్

విశాలాంధ్ర ధర్మవరం:: సామాన్య ప్రజలే అద్భుతాలు సృష్టిస్తారని ఆర్‌డీటీ మహిళా డైరెక్టర్ విష ఫెర్రర్, రీజినల్ డైరెక్టర్ ప్రమీల పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని శిరిడి సాయిబాబా దేవాల యంలోని కళ్యాణ మండపంలో బత్తలపల్లి రీజన్లో గల పది మండలాల నుండి 200 మంది పురుషులు, మహిళలకు సంస్థ సిబ్బందికి గ్రామ సాయి ఎస్ ఏటి లీడర్ల వర్క్‌షాపు రెండ్రోజులుగా నిర్వహించారు. ముఖ్య అతిథు లుగా ఉష ఫెర్రర్, ప్రమీలతో పాటు ట్రైనర్ ఆర్కే, ధనలక్ష్మి, అడ్వకేట్ సుమ లత పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉంటూ మహిళ బాలిక సమస్యలపై 200 సమస్యలు గుర్తించామని, ఇందులో 150 సమస్యలు పరిష్కరించడం చాలా గొప్ప విషయం అన్నారు. గ్రామా లలో ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని కుటుంబాలలో సంతోషాలను చూడటానికి ప్రయత్నం చేస్తున్నందుకు హృదయపూర్వకంగా అభినందిం చారు. విధుల్లో ప్రతిభచూపిన ఎస్ఏటి లీడర్లను ఘనంగా సన్మానించారు.

విద్యుత్ పొదుపు ప్రగతికి మలుపు..

విశాలాంధ్ర ధర్మవరం:: విద్యుత్ పొదుపు ప్రగతికి మలుపు అని విద్యుత్ ఉద్యో గులతో పాటు విద్యుత్ ఏఈలు-నాగభూషణం, కొండారెడ్డి, ఏఏఓ రామకృష్ణ తెలిపారు. పట్టణంలోని పలు కూడలిలో ఫ్లెక్సీలతో ర్యాలీ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు. నేటి విద్యుత్ పొదుపు భావితరాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇంధనాన్ని పొదుపుగా వాడుకున్నప్పుడే దానివల్ల ప్రజలందరూ ప్రయోజనాలను పొందే అవకాశం ఉందన్నారు. కావున ప్రతిఒక్కరూ ఇంధన పొదుపును పాటించడం వల్ల గృహము, వ్యవసాయం, పరిశ్రమ రంగాలలో విద్యుత్ వృథా అరికట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

పోలీస్ యూనిఫామ్స్ పంపిణీ

విశాలాంధ్ర, తలుపుల : స్థానిక పంచాయతీలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై సహా 23 మంది పోలీసులకు యూనిఫామ్ క్లాత్ వైసీపీ సేవాదళ్ జోనల్ ఇంచార్జ్ డీకే బాబు పంపిణీ చేశారు. ఇతరుణంలో వారు డికే బాబుకు ధన్యవాదాలు తెలియ జేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రఫీనాయక్, మండల కన్వీనర్ ఫయాజ్ అహ్మద్, వార్డు మెంబర్లు మౌలాలి, శ్రీనాథ్, రమేష్, ప్రభు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రకు కిట్ల పంపిణీ..

విశాలాంధ్ర, డీ హిరెహాల్: మండలంలోని జజరకల్ పంచాయతీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి బుధవారం ఆడుదాం ఆంధ్ర ప్రాక్టీస్ కోసం హిర్దేహాల్ మరియు జజరకల్ యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి జిల్లాకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు.

క్రీడా సామగ్రి పంపిణీ చేస్తున్న సర్పంచ్

సంక్షేమ పాలనే మా లక్ష్యం... ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర ధర్మవరం:: సంక్షేమ పాలనే మా లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నేలకోట తండా, బుద్దా రెడ్డి పల్లి, ఏలుకుంట్ల, తనకంట వారి పల్లి గ్రామాలలో ఇంటింటికి ప్రచారాన్ని స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు విని అప్పటికప్పుడే పరిష్కారా నికి అధికారులను ఆదేశించారు. జనవరి నుంచి పింఛన్ సొమ్ము 3000 రూపాయ లకు పెంచుతున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి వైస్ ఎంపీపీలు ప్రతాపరెడ్డి చెన్న కృష్ణారెడ్డి తో కలిసి గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లబ్ధి గూర్చి వారు ఆరాధీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ప్రభుత్వంచేయని అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసి చూపించాడని, మరోసారి ముఖ్యమంత్రిని ప్రజలందరూ గెలిపించాలని వారు కోరారు. అదేవిధంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల వారికి ఎంతో ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని సామా జిక వర్గాలను సమన్యాయంతో న్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని తెలిపారు. వాలంటరీ వ్యవస్థను తీసుకు వచ్చి ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించే దిశలో ముఖ్యమంత్రి కృషికి అభినంద నీయమని తెలిపారు. కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి,రామయ్య, ఇన్చార్జి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు గంగమ్మ, ఓపిరెడ్డి, రేగాటిపల్లి సురేష్‌రెడ్డి, నాగానంద రెడ్డి, నాయకులు సంఘాలప్ప, రమేష్, మాజీ కన్వీనర్, లక్ష్మీనారాయణ, బిల్వంపల్లి, కేశవ, హరి గోపాల్, పోతుకుంట రాజు, వెంకటేష్, జయరాం, నారాయణరెడ్డి, ఓబిరెడ్డి, రవీంద్రారెడ్డి, వెంకటేష్ నాయక్, ఆదినారా యణ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

22న మామిళ్లపల్లిలో ఘనంగా కాశీ నాయన ఆలయ ప్రారంభోత్సవం

- భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకుల పిలుపు

విశాలాంధ్ర ధర్మవరం: రెవెన్యూ డివిజన్ పరిధిలోని మామిళ్ళపల్లి మండల దారిలో కట్ట కింద పల్లి గ్రామంలో ఈనెల 25వ తేదీన నూతనంగా నిర్మించిన శ్రీ అవధూత కాశి నాయన దేవాలయం ప్రారంభోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బొమ్మక ఓబిరెడ్డి,బొమ్మక చంద్రమ్మ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇదే రోజున భజన కార్యక్రమాలు కూడా ఉంటాయని, తదుపరి అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అందరి సహాయ సహకారాలతో 26వ తేదీ నుండి నిత్య అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే..

విశాలాంధ్ర, కదిరి: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.25 లక్షల వరకు వర్తింపజేస్తూ ప్రకటించడం తెలిసిందే. ఆరోగ్యశ్రీ కార్డులను బుధవారం మున్సిపల్ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద ఎమ్మెల్యే సిద్ధారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తూ గతంలో దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారని, వారి తనయుడిగా మరో రెండు అడుగులు ముందుకేసి రూ.1000లు దాటిన ప్రతి జబ్బును కూడా ఆరోగ్యశ్రీలో చేర్చి మరింత పేదలకు మెరుగైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. నేడు మరో విప్లవాత్మకమైన నిర్ణయంతో ఆరోగ్యశ్రీ ద్వారా ఏడాదికి రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారని తెలిపారు.

నేడు 2 వేల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ

విశాలాంధ్ర, కదిరి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించు కొని రెండు వేల మంది పేద ప్రజలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే డా.పీవీ సిద్ధారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలో వేస్తున్న లేఔట్‌లలో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే దగ్గరుండి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారుల జాబితా ప్రకారం వారికి ఇంటి పట్టాలను సిద్ధం చేయడమే కాకుండా ఇంటి స్థలాన్ని వారికి కేటాయించే విధంగా జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే మున్సిపాలిటీలో 4 వేలకు పైగా ఇంటి పట్టాలను అందజేసి ప్రభుత్వ గృహాలను మంజూరు చేశామని తెలిపారు.

రైతు సంఘం తాలూకా ఉపాధ్యక్షుడిగా టి.రమణ...

విశాలాంధ్ర కూడేరు : మండల కేంద్రంలోని. వాల్మీకి దేవాలయ ప్రాంగణంలో జరిగిన రైతు సంఘం తాలూకా మహాసభలలో. రైతు సంఘం తాలూకా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా కుడేరుకు చెందిన టి.రమణను రైతు సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నుకు న్నారు. ఈయనతో పాటు ఇప్పేర్‌కు చెందిన గోపాల్ సహాయ కార్యదర్శిలుగా జెల్లిపల్లి రామాంజనేయులు వెంకటేష్ కుడేర్ ధనరాజ్ జ్యోతి కాసిం తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

భిక్షాటనతో అంగన్వాడీ కార్యకర్తల నిరసన

తాడిమర్రిలో...

విశాలాంధ్ర తాడిమర్రి.. తొమ్మిది రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాన్ని వారు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 10వ రోజు అంగన్వాడీ కార్యకర్తలు భిక్షాటన చేస్తూ వారు నిరసన తెలియజేశారు. అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పురవీధుల గుండా దుకాణాల వద్ద కూరగాయలు వద్ద పిచ్చాటన చేస్తూ ప్రభుత్వం తమపై అవలంబిస్తున్న తీరును ప్రజలకు వివరిస్తూ వెళ్లారు. అనంతరం వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎం, ఏఐటీయూసీ నాయకులు శిబిరాల వద్దకు వచ్చి మద్దతు తెలపడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం అంగన్వాడీ మండల లీడర్లు భారతి, జయలక్ష్మి, ఆదెమ్మ , చైతన్య, అరుణ, వెంకటేశ్వరి, వరాహాలమ్మలు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికై ఇన్ని రోజులుగా తాము నిరసన సమ్మెలు చేస్తున్న ప్రభుత్వం కనీసం చర్చలకు కూడా పిలువకపోవడం దారుణమని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోవడం బాధాకరమని తెలిపారు.

అగళిలో...

విశాలాంధ్ర - అగళి : అగళిలో అంగన్వాడీ కార్యకర్తలు బుధవారం భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. ప్రధాన వీధుల్లో పలు దుకాణాల వద్దకు వెళ్లి చీర కొంగు పట్టుకొని బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ నెరవేర్చకపోతే తమకు చివరికి ఇదే గతి అని తెలిపారు. అంగనవాడీ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వం అలసత్వం వహించడం సరైనది కాదన్నారు. భిక్షాటనలో వెంకమ్మ, జయమ్మ, రమామణి, శిల్ప, నరసమ్మ, భాగ్యమ్మ, రంగమ్మ, రమాదేవి, అనీత లక్ష్మీ శ్రీదేవి, సుధారాణి, లక్ష్మీ, మంజమ్మ, పుట్టతా యమ్మ అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు పాల్గొన్నారు

జీతాలు పెంచాలి..

విశాలాంధ్ర పెనుకొండ : పెనుకొండ ఆర్డీవో కార్యాలయం ఎదుట 9వ రోజు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జీతాలు పెంచాలని ప్రమోషన్లు కల్పించాలని కోరుతూ నిరాహార దీక్ష చేపట్టారు.. వారు అక్కడే వంట వరకు చేసుకుని పోరాటం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, ఏఐటీయూసీ నాయకులు, సీఐటీయూ నాయకులు హరి బాబా వలి రమేష్ ఫక్రుద్దీన్ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ తరపున బావమ్మ జయమ్మ తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు

అంగన్‌వాడీలకు న్యాయం చేయాలి

భిక్షాటన చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

- ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- కనీస వేతనం రూ.26 వేలు చేయాలి - తమకు తక్షణమే న్యాయం చేయాలని నిరసనలు తెలిపిన అంగన్‌వాడీలు

విశాలాంధ్ర, కదిరి : 8 రోజుల నుండి సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమస్య లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించాలని, ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని, చనిపోయిన వారి కుటుంబంలోనే ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్‌యాప్‌ను రద్దు చేయాలని, నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాబు నిషా లక్ష్మీదేవి సుజాత రామలక్ష్మి శారద, సువర్ణ, సిఐ టి యు నాయకులు నరసింహులు జగన్మోహన్ రామ్మోహన్ శివ పాల్గొన్నారు.

ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలి

విశాలాంధ్ర బొమ్మనహల్.. బొమ్మనహాల్‌లోని కళ్యాణదుర్గం, బళ్లారి అంతర్ రాష్ట్ర రహదారిపై తిరిగే వాహనదారులతోను, ఇంటింటికీ తిరుగుతూ అంగన్ వాడీలు బిక్షాటన చేసి నిరసన తెలిపారు. రెండు నెలలుగా తమకు జీతాలు లేవని, తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్నామని, ప్రభుత్వం తన మొండివైఖరి విడనాడాలని కోరారు.

.విశాలాంధ్ర.కొత్తచెరువు : అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె పట్ల ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నిమ్మకునీరెత్తినట్లు ఉన్నారని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ తెలిపారు. కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి, మండలాలకు చెందిన అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్లు కొత్తచెరువు బస్టాండ్ కూడలిలో నిరసన తెలిపి దుకాణాల వద్ద భిక్షాటన చేశారు. అనంతరం ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 21,డిసెంబర్ 2023

నష్టపరిహారం... బాధితులకు అందజేత

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : భారత కమ్యూనిస్టు పార్టీ పేదలకు ఎక్కడైనా అన్యాయం జరిగిందంటే వారికి న్యాయం జరిగే దిశగా వారి సమస్యలను పరిష్కరించే వరకు ధర్నాలు నిర్వహించడం ఆనవాయితీగా మనం చూస్తున్నాం. అందులో భాగంగా డిసెంబర్ 4 తేదీన పెద్దవడుగూరు కు చెందిన కే హరిత, భర్త అవినాష్ తన భార్య డెలివరీ కోసం స్థానిక స్నేహలత ఆసుపత్రికి వెళ్లడం జరిగింది. అందులో భాగంగా స్నేహలత యాజమాన్యం డెలివరీ చేయడానికి ఆరోగ్యశ్రీలో తమ వద్ద లేదని తెలియజేస్తూ వారి దగ్గర నుంచి సంతకాలు తీసుకోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు బాధితుల పక్షాన జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తానని వారు చెప్పడం జరిగింది. అందులో భాగంగా బుధవారం ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ కార్యాలయంలో స్నేహలత యాజమాన్యం తరపున డీఈవో శ్రీనాథ్ చేతుల మీదగా బాధితులకు పదివేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ... జిల్లాలో ఆరోగ్యశ్రీ ఉందంటూ ప్రైవేట్ ఆస్పత్రులు బోర్డులు తగిలించి బాధితులు రాగానే మా దగ్గర కొన్ని రోగాలకు మాత్రమే ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని మిగతా వాటికి ఆరోగ్యశ్రీ వర్తించదని రోగులు దగ్గర వేలు వేలు డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులు యాజమాన్యం బాధితులకు సరైన అవగాహన కల్పించకుండా దోపిడీ చేస్తున్నారన్నారు. స్నేహలత ఆస్పత్రి యాజమాన్యం బాధితులు దగ్గర నుంచి 24,000 వసూలు చేసి 10 వేలు ఇవ్వడం సరైంది కాదని వారు పేర్కొన్నారు. మిగతా నగదు వసూలు చేసే దిశగా చర్యలు చేపట్టాలని ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ ని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శులు బి.రమణ, కె.అలిపిరా, నగర కార్యవర్గ సభ్యులు చాంద్బాషా, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కౌశల్ క్విజ్ లో విద్యార్థిని ప్రతిభా

విశాలాంధ్ర - బొమ్మనహల్ : కౌశల్ క్విజ్ 2023 పోటీలో బొమ్మనహల్ విద్యార్థిని జిల్లా స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించినట్లు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ తెలిపారు. హెచ్ఎం రాజ్ కుమార్ కలిపి వివరాల మేరకు స్థానిక హైస్కూల్లో ఎనిమిదో తరగతి చదివే అనూష కౌశల్ క్విజ్ లో జిల్లా స్థాయిలో రెండవ ర్యాంకు వచ్చిందని ద్వారం అనంతపురం జిల్లా సభలో డీఈవో నాగరాజు రూ. 2వేలు రివార్డు ఇచ్చారని తెలిపారు. అనూష రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినట్లు హెచ్ ఎం రాజ్ కుమార్ తెలిపారు. అనంతపురంలో జరిగిన కార్యక్రమంలో బొమ్మనహాల్ ఉపాధ్యాయురాలు తబ్బుమ్ పాల్గొన్నారు. కౌశల్ క్విజ్ పోటీలో అనూష జిల్లా స్థాయిలో రెండో ర్యాంకు వచ్చి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంపై స్థానిక ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అభినందించారు.

అసమర్థ వైసీపీ ప్రభుత్వంపై బీజేపీ నిరసన

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం పెనుకొండ నియోజకవర్గం బిజెపి నాయకులు కార్యకర్తలు అసమర్థ వైసిపి ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని ఈ విధంగా ప్రసంగించారు కేంద్రం ఇచ్చిన 25 లక్షలు ఇల్లు కట్టలేని అసమర్థ ప్రభుత్వం నేడు రాష్టంలో పాలన చేస్తోంది వైసిపి ముఖ్యమంత్రి పేరున ఉన్న జగనన్న కాలనీలో ఎందుకు ఎల్లు కట్ట లేక పోయారు నేడి రాష్ట్రంలో పక్క రాష్ట్రాల కంటే పెట్రోల్ డీజిల్ ధరలు ఎందుకు ఎక్కువగా ఉన్నాయి .విద్యుత్ ఛార్జీలు 5 సార్లు ఎందుకు పేదలపై భారం మోపారు కేంద్ర ఇచ్చే సహకారాన్ని సైతం వినియోగించుకోలేని అసమర్ధ ప్రభుత్వం .2024లో మీ ఎమ్మెల్యేలు మీ ఎంపీలను మీ మంత్రులకు టికెట్లు ఇవ్వడం లేదంటే పరోక్షంగా మీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఒప్పుకున్నట్టే కదా .రాష్ట్రంలో ప్రజా సమస్యల విషయంలో వైసిపి ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలదీస్తాం ఎమ్మెల్యే టికెట్లు ఎంపీ టికెట్లు మార్చడం కాదు ఈ రాష్ట్రంలో ప్రజలు వైసిపి ప్రభుత్వాన్ని మార్చేస్తారు.ఈ ఆందోళన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ స్థానిక నాయకులు రామకృష్ణ మరియు రామాంజనేయులు ఇతర నాయకులు పాల్గొన్నారు .

జాతీయ రైతు దినోత్సవానికి ఆహ్వానం

విశాలాంధ్ర - ఉరవకొండ : జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన ఉరవకొండ పట్టణంలో వీరశైవ కళ్యాణమండపంలో నిర్వహించే జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమానికి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డిని అడిషనల్ ఎస్పీ హనుమంతును, గుంతకల్లు డిఎస్పి నర్సింగప్పను, ఉరవకొండ రూరల్ సి.ప్రవీణ్ కుమార్, అర్బన్ సీఐ తిమ్మయ్య, ఉరవకొండ తాసిల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీడీవో అమృత రాజును వీరితోపాటు పలువురు అధికారులను ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగమల్లి ఓబులేసు బుధవారం వ్యక్తిగతంగా కలిసి ఆహ్వానించారు. జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అని తెలిపారు.

వైసీపీ గెలుపునకు కృషి చేయండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని 3వ వార్డ్ లో బుధవారం వైఎస్ఆర్సిపి యువ నాయకుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పర్యటించారు. మొదటగా కాలనీలోని వైసిపి నాయకులు రియాజ్, షబ్బీర్ లు వైఎస్ఆర్సిపి యువ నాయకుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డిని ఘనంగా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో పర్యటించి, ప్రజల యోగ క్షేమాలను, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతి కార్యకర్త రాబోవు ఎన్నికల్లో వైసీపీ పార్టీని గెలిపించదానికి కృషి చేయాలన్నారు.ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

పర్యావరణం పై అవగాహన పెంచుకోండి

విశాలాంధ్ర - కొత్తచెరువు : మండలం పరిధిలోనే కేసాపురం గ్రామంలో గల ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించిన మానవ హక్కుల సంఘం నాయకుడు భాస్కర్ నాయుడు తెలిపారు విద్యార్థులందరికీ ఉత్తమ జ్ఞానాన్ని అందించారు. అందులో భాగంగా ప్రతి విద్యార్థిప్రకృతి విశిష్టతను తెలుసుకోవాలని, తద్వారా సమస్త జీవరాశులకు ఆహారం, ఆక్సిజన్, నీరు, భూమి, గూడు, తదితరాలు అందించగలరని విద్యార్థి దశలో జ్ఞానవంతంగా ఉండడంఎలా, శక్తివంతంగా ఉండడంఎలా, తరువాత బాధ్యతగా సమాజానికి, తనకుటుంబానికి సేవ చేయడంఎలా అన్న విషయాలపైన కూలం కుశంగా విద్యార్థుల హృదయం తరాలలోకి వెళ్లి బోధన చేశారు. విద్యార్థులందరికీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి మా విద్యార్థులకు ఉత్తమ బోధన చేసిన భాస్కర్ నాయుడుకు పాఠశాలహెడ్ మాస్టర్ అధ్యాపక బృందం కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఐచర్ వ్యాన్ దగ్ధం

విశాలాంధ్ర - బొమ్మనహాల్: మండలంలోని ఉద్దేహాళ్ గ్రామ సమీపాన బళ్లారి, కళ్యాణదుర్గం అంతర్రాష్ట్ర రహదారిపైవరి కోత మిషన్కు సంబంధించిన ఐచర్ వాహనం విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో దగ్ధమై రూ.3.50లక్షలు నష్టం జరిగినా ఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాలు మేరకు కర్ణాటకలోని కంప్లి నుండి వరి కోతయంత్రం ను ఐచర్ వ్యానులో బొమ్మనహాళ్ మండలంలోని గౌనూరు గ్రామ శివారులో. కోతమిషన్ను కిందకు దింపి ఐచర్ వ్యాను డీజిల్ కోసం కర్నాటక సరిహద్దుల్లో ఉన్న డిజిల్ బంకు కు వెళ్లుతుండగా ఉద్దేహాళ్ గ్రామ శివారులోకి రాగానే ఏదో కాలుతున్నట్లు వాసన రావడంతో డ్రైవర్ బాలరాజు అప్రమత్తమయ్యాడు. ఐచర్ వ్యాన్ పక్కన నిలుపుతుండగానే మంటలు చెలరేగాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగి వ్యాన్ ముందు భాగం దగ్ధమైంది. అటుగా వెళ్తున్న టీడీపీ నాయకుడు మల్లీడు శీనతో పాటు స్థానికులు మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ఈ వాహనంలో ఉన్న డ్రైవర్ బాలరాజు తోపాటు రైతు గోవిందు మరో యువకుడు ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పిలుచుకున్నారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణపై అవగాహన

విశాలాంధ్ర-అగళి : వినియోగదారుల వారోత్సవాల్లో బాగంగా బుధవారం స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఎస్ ఎ కాంపిటీషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు పురవీధుల గుండా ర్యాలీగా వెళ్లి వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. కన్స్యూమర్ క్లబ్ కోఆర్డినేటర్ సుదానంద మాట్లాడుతూ వస్తువు ఉపయోగించడానికి తగ్గట్టుగా లేకపోయినా ఆస్తి ప్రాణ నష్టం కలిగించే విధంగా ఉన్న వస్తువు అమ్మిన వారిపై ఫిర్యాదు చేసి తమ హక్కులను కాపడుకోవడమే వినియోగదారుల హక్కుఅన్నారు.వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాన్ని 1986లో భారత పార్లమెంట్లో ప్రవేశపెట్టిగా అది 1987 డిసెంబర్లో దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిందన్నారు. కొనుగో లుదారుల నుంచి ఏదైనా వస్తువు కొన్నప్పుడు అది నాసిరకం అని తేలితే వారిపై న్యాయపోరాటం చేయడమే వినియోగదారులకు ఉన్న హక్కు ఈ పోరాటంలో కొనుగోలదారుడు లేదా ఉత్పత్తిదారుడి నుంచి పరిహారం పొందవచ్చాన్నారు. కొనే వస్తువుల్లో లేదా సేవలో నాణ్యత స్వచ్ఛత ధర వంటివి ఎలా ఉండాలనే సమాచారాన్ని ముందుగా తెలుసుకోవాలి. వస్తువు కొన్న చోటే కేసు వేయాల్సిన అవసరం లేకుండా ఎక్కడైనా కేసు వేసే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ప్రతి వస్తువు కొనుగోలు చేసిన వెంటనే బిల్లులు తీసుకోవాలి. అలాకాకుండా వస్తువు కొంటే మోసపోయే అవకాశం ఉంటుంది. వినియోగదారులకు ఉండే హక్కులు వాటిని పరిష్కరించుకునే మార్గాలను అనేక అంశాలపై స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జాఫర్, కన్సూమర్ క్లబ్ కోఆర్డినేటర్ సుధానంద, పిఈటి నారాయణస్వామి,ఉపాధ్యాయులు ధన్యశ్రీ నాగరత్నమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాను పారదర్శకంగా చేపట్టండి

డిప్యూటీ తాసిల్దార్ సుబ్బారావు

విశాలాంధ్ర - అగళి : ఓటర్ జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా చేపట్టాలని డిప్యూటీ తాసిల్దార్ సుబ్బారావు సిబ్బందికి సూచించారు.స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో బుధవారం బిఎల్ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. త్వరలో ఎన్నికలు జరుగునున్న నేపథ్యంలో ఓటర్ల జాబితాను పారదర్శకంగా చేపట్టాలని డిప్యూటీ తాసిల్దార్ సుబ్బారావు,ఆర్ఐ గుర్రన్న,పేర్కొన్నారు.గ్రామాలలో ప్రతి ఒక్కరిని విచారించి ఓటరు జాబితాను పక్క పారదర్శకంగా చేపట్టాలన్నారు.అదేవిధంగా ఫారం 6 .ఫారం 7. ఫారం 8. ఓటర్ నమోదు చేర్పులు మార్పులు కచ్చితంగా పొందుపరచాలన్నారు. ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా డబల్ ఎంట్రీ లేకుండా గ్రామాలలో ఉన్న వారిని మాత్రమే 18 నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చుకోవాలన్నారు.ఈ సమావేశంలో బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

కాశిరెడ్డి నాయన ఆశ్రమానికి ఇన్వర్టర్ వితరణ

విశాలాంధ్ర-తాడిపత్రి: నాయన పల్లి క్రాస్ వద్ద ఉన్న కాశిరెడ్డి నాయన ఆశ్రమానికి బుధవారము ఇన్వర్టర్, చాపలు, బెడ్ సీట్లు తదితర వస్తువులు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వితరణ చేసినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు రమేష్ బాబు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో రాత్రి సమయంలో కరెంటు లేనప్పుడు భక్తులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు తమ దృష్టికి తెచ్చారు. దీంతో తమ వంతు సాయంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇన్వర్టర్, చాపలు, దిండ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు మద్దిలేటయ్య, కిషోర్, సుబ్రహ్మణ్యం, షాకీర్ భాష, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

యువగళం నవశకం లో బొమ్మనహాల్ యువనాయకులు

విశాలాంధ్ర - బొమ్మనహాల్ : తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా విజయనగరం జిల్లా పోలేపల్లి లో జరిగిన యువగళం నవశకం సభలో బొమ్మనహల్ యూత్ నాయకులు పాల్గొన్నారు. బుధవారం జరిగిన సభలో బొమ్మనహల్ మండలం నుండి ఐ టీడీపీ అధ్యక్షులు కుమార్ స్వామి, యువగళం నవశకం ముగింపు సభ కు బయలు దేరిన బొమ్మనాహాల్ మండలం నుంచి ఐటీడీపీ అధ్యక్షులు కుమార్ స్వామి,మొండి చెన్నప్ప, భవాని, ఎర్రిస్వామి, లోకేష్, నటరాజ్, మణికంఠ, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్మికుల ఆధ్వర్యంలో భిక్షాటన

విశాలాంధ్ర - చిలమత్తూరు : తొమ్మిదవ రోజు సమ్మె సందర్భంగా బుధవారం అంగన్వాడీలు మండల కేంద్రం లోని రోడ్డు ఇరుపక్కల చిరు వ్యాపారులు, ప్రభుత్వ కార్యాలయాలలో బ్యాంకులో ప్రజలతో భిక్షాటన చేపట్టా రు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్‌కుమార్, మాట్లాడు తూ తొమ్మిది రోజుల నుంచి సమ్మెలో ఉన్న అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరుపకుండా కాలయాపన చేస్తుందన్నారు. గత నాలుగున్నర సంవత్సరం కాలం నుంచి అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు ఇస్తామన్నారు అనేక సమస్యలను పరిష్కరిస్తామన్నారు, కానీ ఇప్పటివరకు అంగన్వాడీల పట్ల చూసిచూడినట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు.అంగన్వాడీల సమ్మె చేస్తుంటే ప్రభుత్వం దొడ్డిదా రిన సమ్మెను నీరుకార్చాలని ప్రయత్నిస్తుందన్నారు, కార్మికు లకు భద్రత కల్పించాలని అంగన్వాడీలు చేసే పోరాటానికి వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు సంఘీభావం తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వెంకటేష్ లక్ష్మీనారాయణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శోభారాణి రామ తులసి,పద్మావతి,జయమ్మ,వనజ, సునీత, మాలిన, ఈస్వరమ్మ,శారద, పుణ్యవతి, తోలసి,పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన నాయకులు

విశాలాంధ్ర - మడకశిర: తిరుపతిలోని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వగృహంలో బుధవారం మడకశిర వైకాపా నాయకులు మంత్రిని కలిసి పెద్దిరెడ్డిని ఘనంగా సత్కరించారు.అనంతరం మంత్రితో రెడ్డి కుల నాయకులు మడకశిర రాజకీయ పరిస్థితులపై కాసేపు ముచ్చటించారు. మడిక్షర లో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి గురించి వివరించి భవిష్యత్తులో మడకశిరకు ప్రత్యేకమైన చొరవ చూపించి మడకశిర మరింత అభివృద్ధి సాధించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. దీనికి పెద్దిరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో మండల కన్వీనర్ మరియు సింగిల్ విండో అధ్యక్షులు రామిరెడ్డి,రవీంద్రారెడ్డి,నాగభూషణ్ రెడ్డి,రాజా ప్రతాప్ రెడ్డి,ముద్దారెడ్డి,చిన్నపురెడ్డి, నంజారెడ్డి,ప్రకాష్ రెడ్డి,నరేష్ రెడ్డి,బాలకృష్ణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుండే ప్రణాళిక ఉండాలి

సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా బ్యాగుల పంపిణీ

విశాలాంధ్ర - చిలమత్తూరు రూరల్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిచ్చల్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చిలమత్తూరు లేపాక్షి కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు 248 మందికి డాక్టర్ సాయి ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా బ్యాగులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రణాళిక సిద్ధం చేసుకొని క్రమశిక్షణతో మెలుగుతూ తల్లిదండ్రులును పెద్దలను గురువులను గౌరవిస్తూ ఉండేవారే భవిష్యత్తులో ఎదుగుతారన్నారు, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి వాగ్దానాలు నిల్కొంటూ వస్తుందన్నారు, అదేవిధంగా మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించి, మరిన్ని పథకాలతో విద్యార్థులు లబ్ధి పొందాలన్నారు, అనంతరం జగన్ పుట్టినరోజును పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ వైసీపీ కన్వీనర్ మద్దిపి లక్ష్మీనారాయణ, ఫరూక్, నాగిరెడ్డి, బిసలమానేపల్లి వేణుగోపాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, చౌడప్ప, సుందర్ రాజు, జనార్దన్‌రెడ్డి బాబురెడ్డి, శివ శంకర్‌రెడ్డి వైయస్సార్ కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

భిక్షాటన చేపట్టిన అంగన్వావాడీలు

విశాలాంధ్ర-పుట్లూరు: అంగనవాడి టీచర్ల, హెల్పర్ల సమ్మె తొమ్మిదవ రోజు కొనసాగుతూనే ఉంది రోజు ఏదో ఒక కరూపంలో నిరసన తెలియజేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి అంగన్వాడి టీచర్ల, హెల్పర్ల సమస్యలు పట్టించుకోవడంలేదని పుట్లూరు మండల కేంద్రంలో బస్టాండ్ సర్కిల్ నందు బిచ్చాటన చేపడుతూ నిరసన తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడిల సమస్యలు పరిష్కరించేంత వరకు అనేకుల రూపాల్లో అనేకమైన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించడం జరిగినది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి అంగనవాడి యూనియన్ లీడర్ జయలలిత మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరిచ్చేంత వరకు సమ్మె విరమించుకోమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శశికళ అనంతలక్ష్మి రమాదేవి నాయకుల జి వెంకట చౌదరి టి పెద్దయ్య బి భాస్కర్ రెడ్డి నాగభూషణ్ అంగన్వాడి టీచర్లు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు పై అవగాహన

విశాలాంధ్ర - తనకల్లు : ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ శోభా సువర్ణమ్మ పేర్కొన్నారు బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ఓటు హక్కు వినియోగంపై ప్లే కార్డులను ప్రదర్శిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శోభా సువర్ణమ్మ మాట్లాడుతూ యువ బావి భారత పౌరులు ఓటు హక్కు ద్వారా దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించే వారిని ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. 1.1.2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ నూతన ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు మహేష్, నజీర్ , నరసింహులు, కళాశాల లెక్చరర్లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ

విశాలాంధ్ర- రాప్తాడు : ఆరోగ్యశ్రీకి సంబంధించి రూ 25 లక్షలకు పెంచడంతో బుధవారం సాయంత్రం ఎంపీడీఓ సాల్మన్ చేతులమీదుగా నూతన ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఆరోగ్యశ్రీలో ఉన్న ఏవైనా వ్యాధులకు సంబంధించి ఈ నూతన పథకం వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్చార్జి చిత్రెడ్డి సత్తిరెడ్డి, కన్వీనర్ జూటూరు శేఖర్ బీసీ సెల్ మండల కన్వీనర్ ఆది సొసైటీ డైరెక్టర్ మాచిరెడ్డి కొండారెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు చిత్రా వెంకటేష్, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.